APTEL 2009/31957
# నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | గురువారం | 02-01-2025 | సంపుటి : 15 | సంచిక : 172 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

2లో



అప్పుడే మర్చిపోతే ఎలా?

దిల్ రాజుపై బీఆర్ఎస్ నేతల ఫైర్

2లో

# ఈ ఏడాది ఉప ఎన్నికలు!



- మాజీమంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు
- ఆ ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయానికి చాన్స్
- ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టుల్లో రూ.12వేల కోట్ల అవినీతి?
- రూ.వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి రవాణా!
- ఫార్ములా ఈ రేసు లొట్టపీసు కేసు అంటూ సెటైర్లు!
- నన్ను అరెస్ట్ చేస్తే రేవంత్‌ను కూడా అరెస్ట్ చేయాల్సిందే!
- ఏసీబీ పెట్టిన కేసులో అవినీతి లేని మొదటి కేసు ఇదే!
- అక్టోబర్‌లో బీఆర్ఎస్ చీఫ్ ఎన్నిక, ఫిబ్రవరి,మార్చిలో బహిరంగసభ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకుంటారని తాము భావిస్తున్నామన్నారు. స్పీకర్ తేల్చకపోతే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజక వర్గాల్లో ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చన్నారు.

**అవినీతి లేని మొదటి కేసు ఇదే!**

ఫార్ములా–ఈ రేస్‌లో ఒక్క పైసా అవినీతి జరుగలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పని ఈ కేసులో ఏమాత్రం పసలేదన్నారు. అవినీతిలేనప్పుడు కేసు ఎక్కడిదని కేటీఆర్ ప్రశ్నించారు. ఏసీబీ పెట్టిన కేసులో అవినీతి లేని మొదటి కేసు ఇదేనన్నారు. కోర్టులో కేసు విషయం లో వాదనలు జరిగిన సమయంలో న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానమే లేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసు ఓ లొట్టపీసు కేసు అంటూ సెటైర్లు వేశారు. తనను ఎలాగోలా జైలుకు పంపాలని రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని అందులో భాగమే ఫార్ములా–ఈ రేస్ కేసుతో విఫలప్రయత్నం చేశారని విమర్శించారు. కేసుతనను ఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్

మిగతా 2వ పేజీలో...

# అమలులోకి భూభారతి

- ధరణి పోర్టల్ స్థానంలో కొత్త రెవెన్యూ చట్టం
- ఫోరెన్సిక్ ఆడిటింగ్‌పై ప్రభుత్వం సీరియస్
- యాక్షన్ ప్లాన్‌కు సర్కారు సర్వ సన్నద్ధం
- నేషనల్ ఇన్‌ఫర్మేటివ్ సెంటర్‌కు బాధ్యతలు
- భూ సమస్యల పరిష్కారం సులభతరం
- ధరణి తెచ్చిన తంటాలకు భూభారతితో చెక్!



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో ధరణి పోర్టల్‌ను తొలగించి భూభారత్ చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ చట్టాన్ని 1 జనవరి 2025 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్‌ఫర్మేటివ్ సెంటర్ చేపట్టింది. రాష్ట్రంలోఉన్న అన్ని భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడం సులభతరం అవుతోందని, ధరణి తెచ్చిన తలనొప్పులకు భూభారత్ తో చెక్ పెడతామని ప్రభుత్వం వెల్లడించింది. ఈ చట్టం నేటి నుంచి అమలవుతోంది. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకొచ్చిందని, దాని నిర్వహణ బాధ్యతలను క్రిమినల్ కేసుల్లో చిక్కుకున్న సంస్థలకు, విదేశీ సంస్థలకు అందించారని కాంగ్రెస్ విమర్శించింది. కానీ తమ ప్రభుత్వం అలా కాదని, తెలంగాణ రైతుల భూ వివరాలను మన దేశంలోనే ఉంచుతామని అన్నారు. ఈ చట్టానికి సంబంధించిన బిల్లును డిసెంబర్ 18న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రవేశపెట్టారు. డిసెంబర్ 20,21న తేదీల్లో ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. గవర్నర్ ఆమోదం కూడా అందిన వెంటనే ఈ చట్టానికి సంబంధించిన పలు కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది ప్రభుత్వం. ధరణి పోర్టల్ ఇక జనవరి 1నుండి భూ భారతి పోర్టల్‌గా అవతరించింది. టెర్రాసిస్ గడువు

మిగతా 2వ పేజీలో...



# కేంద్రం ఆ'కర్షక' మంత్రం!

- రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త
- ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు
- కేటాయింపులు రూ.69,515 కోట్లకు పెంపు
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత
- రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ పొడిగింపు
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా

మిగతా 2వ పేజీలో...

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

- తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- 2024 చరిత్ర తిరగరాసిన సం.
- అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు
- మీడియా ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు



**అమరావతి- నీలగిరివార్త :**
ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు

మిగతా 2వ పేజీలో...



# మెట్రో పరుగులు మరింత దూరం!

- మేడ్చల్, శామీర్‌పేటలకు మెట్రో పొడిగింపు
- డిపిఆర్ సిద్ధం చేయాలని ఎన్వీరెడ్డికి ఆదేశం
- రాజధానివాసులకు సీఎం రేవంత్ తీపికబురు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్–మేడ్చల్

మిగతా 2వ పేజీలో...

# ధారుణంగా..

## తాగేసిన తెలంగాణ మద్యంప్రియులు

- 30, 31 తేదీల్లో రూ.684 కోట్ల లిక్కర్ సేల్స్
- ఎక్సైజ్‌శాఖ చరిత్రలోనే రికార్డుస్థాయి విక్రయాలు
- న్యూ ఇయర్ విందుల్లో ఏరులై పారిన మద్యం
- హైదరాబాద్ సిటీలో నో క్రైం.. నో యాక్సిడెంట్స్!
- వారం ముందు నుంచే పోలీసు శాఖ వార్నింగ్‌లు
- డిసెంబర్ 31 రాత్రి రూల్స్ మరింత కఠినతరం
- తెలంగాణ పోలీసులు ఫిక్స్ అయ్యారు.. ఫిక్స్ చేశారు

| | |
|---|---|
| డిసెంబర్ 23: | రూ. 193 కోట్లు |
| డిసెంబర్ 24: | రూ.197 కోట్లు |
| డిసెంబర్ 26: | రూ. 192 కోట్లు |
| డిసెంబర్ 27: | రూ. 187 కోట్లు |
| డిసెంబర్ 28: | రూ.191 కోట్లు |
| డిసెంబర్ 30: | రూ. 402 కోట్లు |
| డిసెంబర్ 31: | రూ. 282 కోట్లు |



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మందుబాబులు తెగ తాగారు.తాగి ఊగారు.ఎక్సైజ్ శాఖకు మాంచి కిక్కిచ్చారు.ఒక్కమాటలో చెప్పాలంటే చరిత్ర తిరగరాశారని అనుకోండి. ఇట్స్ ఏ న్యూ ఇయర్ పార్టీ అంటూ చెలరేగిపోయారు మందుబాబులు. పెగ్గుపెగ్గుకి పిచ్చెక్కించారు. ఎక్సైజ్ శాఖే బిత్తరపోయేలా మద్యాన్ని మంచినీళ్లలా తాగేశారు.

**ఎక్సైజ్‌శాఖ చరిత్రలోనే లేనంతగా..**

ఎక్సైజ్‌శాఖ చరిత్రలోనే ఎన్నడూ చూడని రికార్డు స్థాయిలో మద్యం విక్రయాలు జరిగాయి. రాష్ట్ర ఖాజా నాకు లచ్చిందేవిని తెచ్చిపెట్టింది. గతంతో పోల్చితే ఈసారి మద్యం అమ్మకాలు భారీగా పెరిగి నట్లు మద్యం షాపుల యాజమన్యాలు చెబుతు న్నాయి. తెలంగాణలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు పెరిగాయి, మొత్తం రూ.3,805 కోట్ల విలువైన మద్యం అమ్మినట్లు ఎక్సైజ్‌శాఖ లెక్కల్లో తేలింది. డిసెంబరు 23 నుండి 31 వరకు ముఖ్యంగా అధిక అమ్మకాలు జరిగాయి. ఈ రోజుల్లో బిజినెస్ ఇది రూ. 1,700 కోట్ల మేర

మిగతా 2వ పేజీలో...

# ఎగవేతల్లో రేవంత్ రికార్డు!

- ప్రభుత్వ విధానాలపై మాజీమంత్రి హరీశ్‌రావు ఆగ్రహం
- కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేస్తున్నదని ధ్వజం
- కొత్తగా రైతు భరోసాకు అప్లికేషన్లు అనుమానించడమే!
- రైతులను నేతల చుట్టూ తిప్పుకోవడానికే ప్రభుత్వం చర్యలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కొత్తగా రైతుభరోసా కోసం అప్లికేషన్లు అడుగుతున్నారని, రైతులకు బేడీలు వేసి అవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల్ని దరఖాస్తుల పేరుతో దోషుల్లా చూస్తోందని, తెలంగాణ సర్కారుపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. 80 లక్షల మంది రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని, విజయవంతంగా రైతు భరోసాని సీఎం ఎగ్గొట్టారని అన్నారు. సంగారెడ్డిలో హరీశ్ రావు మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసాలో కోతలు పెట్టడానికి సీఎం,మంత్రులు కష్టపడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మూడు పంటలకు రైతు భరోసా ఇవ్వాలన్న రేవంత్ ఇప్పుడు మాట మార్చారని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ నాలుకకు నరం లేదు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతారని తెలిపారు. రాష్ట్రంలో సగం మంది రైతులకు రుణమాఫీకాలేదని అన్నారు.కొత్తగా రైతుభరోసాకోసం

మిగతా 2వ పేజీలో...

# మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ


## సిఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు

**ముంబై- నీలగిరివార్త :**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో.. తార్కా సిడం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి.



ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్ట్రాల్లో మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. తెలుగు రాష్ట్రాలు, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో

మిగతా 2వ పేజీలో...



# సీఎం రేవంత్ విదేశీయానం!

- ఆస్ట్రేలియా, సింగపూర్‌లో పర్యటన
- జనవరి 16, 17 తేదీల్లో టూర్
- క్రీడల ప్రగతిపై అధ్యయనం

బ్యూరోచీఫ్ – నీలగిరివార్త :
సీఎంరేవంత్ రెడ్డి క్రీడల ప్రగతి కి తీసుకుంటున్న కార్యక్రమాలను అధ్యయనం చేసేందుకు విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. రేవంత్ రెడ్డిబృందం పర్యటించనున్న ట్లుగా సమాచారం. పర్యటనలో భాగంగా సీఎం బృందం క్వీన్‌లాండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించనున్నారు. జనవరి 16, 17తేదీల్లో రేవంత్ రెడ్డి బృందం

మిగతా 2వ పేజీలో...



# జూబ్లీ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా**

**హైదరాబాద్- నీలగిరివార్త :**
సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ప్లాట్ ఫాం లను పరిశీలించారు. ప్లాట్‌ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

# కేంద్రం ఆ'కర్షక' మంత్రం!

మొదటిపేజీ తరువాయి..

మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025-26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సిడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

# ఎగవేతల్లో రేవంత్ రికార్డు!

మొదటిపేజీ తరువాయి..



అప్లికేషన్ల సేకరణ మొదలు పెట్టారని, రైతులకు బేడీలు వేసిఅవమానించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల్ని దరఖాస్తుల పేరుతో దోషుల్లా చూస్తోందని చెప్పారు. రైతులు మళ్లీ పైరవికారులు, కాంగ్రెస్ నాయకుల ఇళ్ల చుట్టూ తిరిగేలా చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగుటింగు మని రైతు బంధు వచ్చేదని హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ వరంగల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ లీకులు ఇచ్చి కొన్ని వార్తలు రాయిస్తుందని, పంట పండించే భూములకు రైతు భరోసా ఇస్తామంటున్నారని తెలిపారు. దీనివల్ల పండ్ల తోటలు, ఆయిల్ పామ్, చెరుకు రైతులు నష్టపోతారని చెప్పారు.

# సీఎం రేవంత్ విదేశీయానం!

మొదటిపేజీ తరువాయి..

సింగపూర్.లో పర్యటించనుంది. సింగపూర్‌లోని క్రీడా ప్రాంగణాలు పరిశీలిస్తారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, స్పోర్ట్స్ అథార్టీ చైర్మన్ శివసేనారెడ్డిలు, అధికారులు ఆ దేశాల్లో పర్యటిస్తారు. అయితే సీఎం విదేశీ పర్యటనల తేదీలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఇదే నెల జనవరి 20 నుంచి 24వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతారు. తెలంగాణకు భారీ పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ సదస్సుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈసదస్సులో 50కిపైగా దేశాలనుంచి ప్రభుత్వ పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు.రాష్ట్రంలో పెట్టుబడులకుఅవకాశాలు ఉన్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో తెలంగాణ పెవీలియన్ పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

# సూర్యపేట జిల్లాలో విషాదం

**వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు**

**సూర్యాపేట- నీలగిరివార్త :** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు


- ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యం
- మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది
- మాజీ మంత్రి, కేటీఆర్ వెల్లడి


**హైదరాబాద్- నీలగిరివార్త :**
చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



**పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్**
తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ 2025 క్యాలెండర్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తాటిపర్తి వద్దకు ఎర్రగొండపాలెం ప్రజలు







- జగనన్న రాజ్యస్థాపనే లక్ష్యం అంటూ ఎమ్మెల్యే దిశానిర్దేశం
- రోజురోజుకు ఎర్రగొండపాలెం ఓటర్లలో తాటిపర్తికి ఆదరణ
- సుమారుగా 50వేల మందికి చికెన్ పలావు భోజనం ఏర్పాటు
- ఎర్రగొండపాలెంలో దోపిడీ దొంగలకు అతి త్వరలోనే మంగళం కార్డు
- దొంగల ముఠా వల్ల నియోజకవర్గంలో భద్రత లేకుండా పోయింది : తాటిపర్తి

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:**
ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు బుధవారం నాడు వేకువ జాము నుండే వైకాపా నేతలు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు తరలివచ్చారు.యర్రగొండపాలెం నియోజకవర్గంలో గల పుల్లలచెరువు,పెద్దారావీడు,త్రిపురాంతకం మండలాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చారు.దీంతో పరిసరాలు జనసంద్రంగా మారాయి.చాలామంది రావడంతో ఒక్కొక్కరిని సిబ్బంది లోపలికి అనుమతించారు.గంటల తరబడి కార్యకర్తలు వేలాదిగా వస్తూనే ఉండడంతో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తానే స్వయంగా బయటకు వచ్చి కార్యకర్తలకు,నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతూ మీ అభిమానానికి ధన్యవాదాలు అని,మనమందరం కలిసికట్టుగా పోరాడి మన దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుల తనయుడు,వారసుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని అధికారంలోకి సాధించుకుందామంటూ, ఇకముందు మన ప్రయాణం చాలా ఉందని ఆయన పార్టీ శ్రేణులకు అభిమానులకు పిలుపునిచ్చారు. అలాగే ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపాలో ఓవైపు దోపిడీ దొంగల ముఠా రాజ్యమేలుతుందన్నారు.ఈ ముఠా ఎంత మేర పరిపాలన సాగిస్తుందంటే ప్రతి పనికి ఒక రేటు.. ఉదాహరణకు ఓ నిండు ప్రాణం పోవుటకు కారకులైన వ్యక్తుల సమూహాన్ని కాపాడాలంటే నా రేటెంత...అంటూ మరోవైపు ప్రభుత్వ అధికారుల పై ఈ దొంగల ముఠా బలవంతపు ఒప్పందాలతో గతంలో దళితులకు పంపిణీ చేసిన సీలింగ్ ల్యాండ్లను సైతం అమ్ముకుంటూ యదేచ్ఛగా ఎర్రచందనం పెంచుతుంటే,మరోవైపు పుల్లలచెరువు మండలంలో కొండలను కొల్లగొట్టి వివిధ కంపెనీల పేర్లతో రియల్ మాఫియా ప్రయత్నాలు మూడు పూలు ఆరు కాయలు వల్లే కొనసాగించుటకు ఇటు రెవెన్యూ,మరోవైపు పోలీస్ వ్యవస్థలను సైతం రాజకీయ ప్రోద్బలంతో రేషన్ మాఫియా వలె, భూమాఫియా,నిందితుల పరార్ మాఫియాలు కొనసాగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో చంద్రబాబు ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న తీరు పై ఆయన తీవ్రంగా అసంతృప్తి చెందారు.

# ఈ ఏడాది ఉప ఎన్నికలు!

మొదటిపేజీ తరువాయి..

రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అందులో భాగంగా ఫార్ములా ఈ రేసు కేసుతో ఆరో విఫల యత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు.

**రేవంత్‌ను కూడా అరెస్ట్ చేయాల్సిందే!**
ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులోతనను అరెస్ట్ చేస్తే సీఎంరేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాల్సిందేనన్నారు. ఫార్ములా-ఈ రేసుకు అప్పుడు మంత్రిగా తాను అనుమతిస్తే ఇప్పుడు రద్దు చేశారన్నారు. తాను తప్పు చేస్తే రేవంత్‌రెడ్డిది ఒప్పు ఎలా అవుతుందని సూటిగా ప్రశ్నించారు. ఈ నెల 7న ఈడీ విచారణకు హాజరయ్యే విషయంపై న్యాయ నిపుణులు నిర్ణయిస్తారన్నారని పేర్కొన్నారు తెలిపారు. తనకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందన్నారు. ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టు ల్లో రూ.12వేల కోట్ల అవినీతి జరుగుబోతోందని బడా కాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు రూ.వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారని ఆరోపించారు.

**అక్టోబర్‌లో బీఆర్ఎస్ చీఫ్ ఎన్నిక**
కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారని స్పష్టం చేశారు. కేసీఆర్ తమ ట్రంప్ కార్డ్! ఆయన ఎప్పుడు రావాలో? ఆయనకు తెలుసునన్నారు. ఫిబ్రవరి,మార్చిలో పార్టీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. వేసవికాలం నుంచి పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు. అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని కేసీఆర్‌ను తాను పార్టీ అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు చేసిన వ్యాఖ్యలపై సైతం కేటీఆర్ స్పందించారు. దిల్ రాజుకు రెండు సినిమాలు ఉన్నాయని వాటి గురించే ఆయన బాధ అని వ్యాఖ్యానించారు.

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

మొదటిపేజీ తరువాయి..

తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. 1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేసాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు. దీపం, నాలుగు వేలు పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.



# మెట్రో పరుగులు మరింత దూరం!

మొదటిపేజీ తరువాయి..

(23 కిలోమీటర్లు), జేబీఎస్-శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.





# అప్పుడే మర్చిపోతే ఎలా?

- దిల్ రాజుపై బీఆర్ఎస్ నేతల ఫైర్
- రాజకీయాలకు సినీ పరిశ్రమను వాడుకోవద్దని మండిపడ్డ నేతలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
నిర్మాత దిల్ రాజుపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హామీలు, సమస్యలపై ప్రజల దృష్టి మళ్లించేందుకే అల్లు అర్జున్ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి అలా మాట్లాడారని, వాళ్లతో సెటిల్ చేసుకుని ఇప్పుడు ఏం మాట్లాడటం లేదన్న కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు స్పందిస్తూ రాజకీయాల కోసం సినీ పరిశ్రమను వాడుకోవద్దని మండిపడ్డారు. దీంతో దిల్ రాజు చేసిన ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కేటీఆర్ వ్యాఖ్యలను దిల్ రాజు వక్రీకరిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ఆరోపించారు. సినీ ఇండస్ట్రీని ఇబ్బంది పెట్టిన సీఎం రేవంత్ రెడ్డికి దిల్ నిర్మాత మద్దతు తెలిపారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో చిత్ర పరిశ్రమ ఖ్యాతి ఎంతగా పెరిగిందో? అప్పుడే మర్చిపోయారా?అని ఎర్రోళ్ల శ్రీనివాస్ ప్రశ్నించారు.

# అమలులోకి భూభారతి

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 31తో ముగిసింది. జనవరి1 నుండి భూ భారతి పోర్టల్ నిర్వహణను ఎన్ఐసీ పూర్తి స్థాయిలో చేపడుతోంది. ఈ క్రమంలో టెర్రాసిస్ తన దగ్గర ఉన్న ధరణి పోర్టల్ సమాచారం మొత్తాన్ని నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ కు అందించనుంది. దీంతో ఫోరెన్సిక్ ఆడిటింగ్ పై సర్కార్ సీరియస్ యాక్షన్ ప్లాన్ కు రెడీ అయింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. గత ప్రభుత్వం ధరణి పేరుతో రాత్రికి రాత్రే వందల ఎకరాలు కొల్లగొట్టారని ఇప్పటికే ప్రభుత్వ పెద్దలు స్పష్టం చేశారు. అర్థరాత్రి ఎవరు లాగిన్ అయ్యారు..ఏ సర్వర్ నుండి ఏ ఐపి అడ్రస్ అయ్యారు,ఏ సర్వే నెంబర్ నిషేధిత జాబితా నుండి తొలగించారు అనే అంశాలపై ఫోకస్ పెట్టారు అధికారులు. ఈ విషయం లో పలు కీలక విషయాలు ఫోరెన్సిక్ ఆడిట్ లో ధరణి లావాదేవీలు ట్రాన్సాక్షన్ హిస్టరీ ద్వారా వెల్లడి కానున్నాయి. సుమారు రూ.2 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. నిషేధిత జాబితా భూములు రాత్రికి రాత్రే ఓ పెద్ద మనిషి సమక్షంలో సక్రమం అయ్యాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ పరిధిలోనే సుమారు 15వేల ఎకరాలు హాం ఫట్ అయ్యాయన్నారు. 2014 నుండి రికార్డులు పరిశీలించి..ధరణి పోర్టల్ లావాదేవీలపై ఫోరెన్సిక్ ఆడిటింగ్ చేస్తామని, విచారణ కమిటీ వేసి దోషులను తేల్చే ప్రక్రియను వేగవంతం చేయనున్న తెలంగాణ ప్రభుత్వం తెలిపింది.

# మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

మొదటిపేజీ తరువాయి..

కూబింగ్ తీవ్రతరం చేసింది.అందులోభాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం .. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు.



# ధారుణంగా..

మొదటిపేజీ తరువాయి..

జరిగింది. 2023లో ఇదే కాలంతో పోలిస్తే ఈ సారి రూ. 200 కోట్ల మేర సేల్స్ పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

**ఆయా తేదీల్లో రోజువారీ విక్రయాల లెక్కలు ఇలా!**
డిసెంబర్ 23: రూ. 193 కోట్లు
డిసెంబర్ 24: రూ.197 కోట్లు
డిసెంబర్ 26: రూ. 192 కోట్లు
డిసెంబర్ 27: రూ. 187 కోట్లు
డిసెంబర్ 28: రూ.191 కోట్లు
డిసెంబర్ 30: రూ. 402 కోట్లు
డిసెంబర్ 31: రూ. 282 కోట్లు

పండుగల సీజన్, నూతన సంవత్సర వేడుకల కారణంగా విక్రయాలు ఈ స్థాయిలో పెరిగాయని ఎక్సైజ్ శాఖ తెలిపింది.

**శభాష్ పోలీస్!**
తెలంగాణపోలీసులుఫిక్స్ అయ్యారు ఫిక్స్ చేశారు ఇంకేముంది ఫర్ఫెక్ట్ ప్లానింగ్‌తో న్యూఇయర్ సెలబ్రేషన్స్‌ను విజయవంతం చేశారు. ముఖ్యంగా హైదరా బాద్ సిటీలో అయితే నో క్రైం జీరో యాక్సిడెంట్స్ అవును.. హైదరాబాద్ సిటీలోని కోటికి పైగా ఉన్న జనం ఒకే రోజు ఒకేసారి వేడుకలు చేసుకుంటారు. వేలాది ఈవెంట్స్ జరిగాయి. హోటల్స్,బార్లు, పబ్స్, ఫంక్షన్ హాల్స్ ఎక్కడ చూసినా సెలబ్రేషన్స్ అంబరాన్నంటాయి.ఐనా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. పక్కా ప్లానింగ్‌తో పనిచేసిన పోలీస్ యంత్రాంగం విజయం సాధించింది. వారం రోజుల ముందు నుంచే వార్నింగ్ లు ఇస్తుండటం డిసెంబర్ 31న స్ట్రిక్ట్‌గా రూల్స్ అమలు చేయడంతో ఆల్ హ్యాపీస్ అన్నట్లుగా ఉంది పరిస్థితి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

గురువారం 2-1-2025





# ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా -పప్పతి.సుబ్బారావు**



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండలం,దోర్నాల ఆర్యవైశ్య సంఘం కమిటీ సమావేశం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానము నందు జరిగిన సమావేశంలో మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు ౦ ప ప్పతి. సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వైస్ ప్రెసిడెంట్ – సంక. ప్రసన్న, సెక్రటరీ –హెచ్చ.రఘు, జనరల్ సెక్రెటరీ ౦ గుంట్ల. చలపతిరావు, ట్రెజరర్ – పెరుమళ్ళ. రామారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పప్పతి. సుబ్బారావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘంలో ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తెస్తే తప్పనిసరిగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండి ఏ సమస్య వచ్చినపరిష్కరించుకోవచ్చు అన్నారు. అందరం ఐకమత్యంగా ఉంటే దేనినైనా సాధించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద దోర్నాల మాజీ సర్పంచి. హెచ్చ.హ రగోపాల్, ఐ యిత. సుబ్బా రావు, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు. నాగె ళ్ళ. సత్యనారాయణ,శి దెళ్ల. వెంకటనారాయణ,రావి క్రింది.సుబ్బారావు,సంక్క. ప్రసన్న, గ్రందె. భద్ర రావు,రావి క్రింది. నరసింహారావు, పెరుమళ్ళ. రమేష్, ఆర్యవైశ్య నాయకులు సంఘం నాయకులు,నెంబర్లు, అభిమాను తదితరులు పాల్గొన్నారు.

# వై చెర్లోపల్లి, చిలక చర్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం





పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, వై చెర్లోపల్లి, చిలక చర్ల గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం జరిగింది. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంట ను సందర్శించి, మొక్కజొన్న పంటలోకత్తెర పురుగు, కాండం తొలుసు పురుగు, సస్య రక్షణ చర్యల ను గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ. ఈ. ఓ. చైతన్య కుమార్, వి. ఎస్. ఏ.షద్రక్ బాబు,వ్యవసాయ సిబ్బంది. రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగొండపాలెంకు తరలి వెళ్లిన దోర్నాల వైఎస్ఆర్సిపి నాయకులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, తాటిపర్తి. చంద్రశేఖర్ కు025 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు, పెద్దదోర్నాల మండలం వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంటా . వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారము వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో వాహనాలలో ఎర్రగొండపాలెం నాకు వెళ్లి ఎమ్మెల్యే తాడి పత్రి. చంద్రశేఖర్ గృహం వద్ద2025 నూతన సంవత్సరం,పూల మాలలతో, బుక్కేలతో, శాలు వలతో, ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంటా. వెంకట రమణారెడ్డి, పెద్దదోర్నాల మాజీ సర్పంచి ఎక్కంటి. లింగారెడ్డి, చిట్యాల. వెంకటేశ్వర రెడ్డి, చిట్యాల. శ్రీనివాసరెడ్డి, గుండారెడ్డి. రమణారెడ్డి, కాశీ రాములు. మరియు అయిన ముక్కుల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర ఆరాధన

**బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా**




నీలగిరి వార్త, సూర్యాపేట:-

స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట బేతెస్థ ప్రార్ధన మందిరం నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్– కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సం వత్సర ఆరాధనా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్, అరటి పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రజలం దరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తూ ఆశీస్సులతో 2025 లో సుఖసంతోషాలతో,ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమం లో మీసాల తీతు, శీలం రామన్న ,యడవెల్లి యేసుపాదం,ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్,రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద

**కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు వై. ఆశీర్వాదం. కే.వెంకటేశం.**

**చెంచు గిరిజనుల సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తా, ఐటీడీఏ పీ.ఓ. వెంకట శివ ప్రసాద్ హామీ.**





పెద్దదోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, శ్రీశైలం ఐ టి డి ఏ పి.ఓ వెంకట శివ ప్రసాదు కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా, కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వై. ఆశీర్వాదం, కే. వెంకటేశం, లు పూలమాలతో, బొకేలతో, శాలువలతో ఘనంగా2025 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, అనంతరము చెంచు గిరిజన గ్రామాలలో ఉన్న సమస్యలపై విన్నత పత్రాన్ని ఐటీడీఏ పీ.ఒ.వెంకట శివప్రసాద్ కు బుధవారం అందజేశారు. స్పందించిన పి.ఓ.వెంకట శివ ప్రసాదు మాట్లాడుతూ చెంచు గిరిజన గ్రామాలలో రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, లేనివారికి ఆయా గ్రామాలలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేసి,కార్డులు ఇచ్చేందుకు కృషి చేస్తా ను అని హామీ ఇచ్చారు, అని వై ఆశీర్వాదం, కే. వెంకటేశం ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. మరియు ఇళ్ల పట్టాలు ఉన్నవారికి, ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, పాత ఇండ్లు బదులు కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని పిఓ తెలిపినారని ఆశీర్వాదం, వెంకటేశ0,లు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులకు సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. నీటి సమస్య ఉన్న చెంచు గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాము అన్నారు అని ఆశీర్వాదం. వెంకటేశములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడుముల.కన్నా, భ్రమరాంబ, దాసరి గురవయ్య,అంజి,పార్వతి, పులిచెర్ల అంకన్న,వీరయ్య,పి మల్లికార్జున, ఎస్ కే బాబు,శ్రీను, తదితరులు చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం రక్షణ సమితి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

దేవరకొండ నీలగిరి వార్త



భారతదేశంలో సమాచార హక్కు చట్టాన్ని రూపొందించడం ఒక మైలురాయి అని అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో బుధవారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితినూతన సంవత్సర-2025 క్యాలెం డర్ను అచ్చంపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిక్కుడు వంశీ కృష్ణ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 పారదర్శకత జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం అవినీతిని అరికట్టడం, పౌరులకు సాధికారత కల్పించడంలో దోహదపడు తుందని ఆయన అన్నారు.ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేయడం కోసం బలమైన చట్టపరమైన చర్యలు పౌరులు తమ హక్కులను వినియోగించుకోవడానికి అనువైన చట్టమే సమాచార హక్కు చట్టం-2005 అని ఎమ్మెల్యే అన్నారు..ప్రభుత్వ అధికారులను జవాబుదారీగా ఉంచడానికి ఇది శక్తివంతమైన సాధనంలా ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వారితోపాటు రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శికి సన్మానం

**పద్మశాలి సమాజానికి బాసటగా నిలవాలి**

**శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువతో సన్మానించిన పద్మశాలి యువకులు**



దేవరకొండ నీలగిరి వార్త

అఖిలభారత పద్మశాలి సంఘం కార్యదర్శిగా ఇటీవల నియమితులైన దేవరకొండ పట్టణానికి చెందిన ఏలే యాదయ్యను బుధవారం దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి నాయకులు యువకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏలే యాదయ్య తన జీవితాన్ని సామాజిక ధార్మిక పద్మశాలి సంఘానికి ఎక్కువగా సమయాన్ని కేటాయిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. పద్మశాలి యువత సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వారిని సమాజంలో గర్వంగా తలెత్తుకునే విధంగా అఖిలభారత పద్మశాలి సంఘం వారికి అండగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ పద్మశాలి నాయకులు ముసిని అంజన్, ముసిని అంజిబాబు, గుర్రం రవీందర్, అప్పం అజయ్, పగిడిమర్రి శివ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ అచివర్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2025 వేడుకలు

**కరపత్రం ఆవిష్కరణ**

**కేకు కోసి సంబరాలు నిర్వహించిన అకాడమీ చైర్మన్, డైరెక్టర్**

**2025 విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కి పునాది కావాలి**

**నవోదయ, సైనిక్ స్కూల్, ఆర్.ఎం.ఎస్ ..,ఆర్.ఐ.ఎం.ఎస్. టీ.ఎస్, గురుకుల స్టేట్ సైనిక్, స్కూళ్లలో అడ్మిషన్స్ ప్రారంభమైనవి**

**హాస్టల్ వసతి ఏర్పాటు**

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అకాడమీ చైర్మన్ సిరందాసు మౌనిక, డైరెక్టర్ వరుణ్**




దేవరకొండ నీలగిరి వార్త

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అకాడమీ నిరంతరం కృషి చేస్తుందని అచీవర్స్ అకాడమీ చైర్మన్ సిరందాస్ మౌనిక, డైరెక్టర్ వరుణ్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం అకాడమీలో కేకు కోసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయ సైనిక్ స్కూల్ ఆర్ఎంఎస్ ఆర్ఐఎంఎస్ టీఎస్ గురుకుల స్టేట్ సైనిక్ స్కూల్ లలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ఈ ఏడాది హాస్టల్ వసతి సైతం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. వేసవికాలంలో 45 రోజుల10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల కోచింగ్ జనవరి ఫస్ట్ నుండి ప్రారంబమగు నని, ఐదవ తరగతి ఎనిమిదో తరగతి విద్యార్థులకు నవోదయ సైనిక్ స్కూల్లో లాంగ్ టర్మ్ ఫిబ్రవరి 3 నుండి ప్రారంభమవుతుందని,2024 -25 సంవత్సరానికి మూడవ నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుండి ప్రత్యేక క్లాసులు నిర్వహించబడునని, 6 వ, 7 వ, తరగతి తో పాటు 8 వ,9 వ, తరగతి విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ తరగతులు మార్చి ఒకటి నుండి ప్రారంభమొన్నని వారు తెలిపారు. ప్రతి ఆదివారం గ్రాండ్ టెస్టులు రోజువారి పరీక్షలు నిర్వహించబడని ఇట్టి మార్కులు ఎప్పటికప్పుడు వాట్సాప్ ద్వారా తెలియజేయబడునని పేర్కొన్నారు. కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గతానికి భిన్నంగా విజయాలు సాధించడం కోసం తమ అకాడమీ పనిచేస్తుందని తెలిపారు. నూతన సంవత్సరం అందరి జీవితాల్లో సుఖమయం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వరుణ్ ఉపాధ్యాయులు సరిత, అనిత , శేఖర్ ,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైయస్సార్ సిపి యువ నాయకులు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పెద్ద దోర్నాల మండల వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంటా.వెంకట రమణారెడ్డి నీ2025 వ నూతన సంవత్సర0సందర్భంగా పూలమాలతో, బుక్కేలతో, శాలవలతో బుధవారము ఘనంగా దోర్నాల మండలం వైఎస్ఆర్సిపి యువ నాయకులు, గోల్మారి.శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాశీ రాములు, వైఎస్ఆర్సిపి యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు




పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 1.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, ఎర్రగొండపాలెం పట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో2025 వ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు కు, కూటమి శ్రేణులు, టి. ఎన్.టి.యు.సి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారము 2025 నూతన సంవత్సర,సందర్భంగా పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు, పరీక్ష ప్యాడ్ ల తో ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వలీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి. గాలయ్య నాయక్, వెంకటేశ్వర రెడ్డి,కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 5వ ద్వైవార్షిక సమావేశానికి మంత్రికి ఆహ్వానం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



ఉర్దూ మస్కాన్, ఖిల్వత్, చార్మినార్ దగ్గర జనవరి 5వ తేదీన తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ 5వ ద్వైవార్షిక సమావేశానికి అతిధిలుగా రావాలని సమాచార శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మరియు సమాచార కమీషనర్ హరీష్ ను సచివాలయంలో కలిసి ఆహ్వానించిన టీజేఏ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రమణారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.ఆర్.ఘోరీ,మహమ్మద్ ఖాలీక్ అహ్మద్, ఎం.ఏ. వలి, మహమ్మద్ అరిఫ్ ఖాన్, మహమ్మద్ హాబీబుద్దిన్, సయ్యద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 01

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ చారి సతీమణి సౌజన్య మరణించగా వారి భౌతిక దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ వారి దాన సంస్కారాలకు 5000 రూపాయల అందించడమైనదని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ చారి యొక్క సతీమణి మరణించడం చాలా బాధాకరమైన విషయం వారి యొక్క కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వేడుకున్నట్టుగా ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బోలే పోగు రమేష్ గొడిశాల అర్జున్ గౌడ్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వరూప వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దత్తాత్రేయ నగర్ కాలనీలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి1):
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలో కాలనీ అధ్యక్షులు డి.రమేశ్ పాల్గొన్ని కేకు కటింగ్ చేసి , కాలనీ వాసులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకున్నారు. వేడుకలో మహిళలు చిన్నారులు, పాల్గొని మంగళవారం రాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో సెక్రటరీ పి వెంకట్ రెడ్డి ఉపాధ్య క్షుడు టి శోభన్ ట్రెజరర్ బి కిరణ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ



అబ్దుల్లాపూర్ మెట్ నీలగిరి వార్త (జనవరి 1):

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) 55వ, అవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం లోని కవాడిపల్లి గ్రామంలో బుధవారం జెండాను ఆవిష్కరించిన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం , సోషలిజం అనే మూడు సిద్ధాంతాలకు కోసం అందరికీ విద్య అందిచడం కోసం నిరంతరం ఉద్యమిస్తున్నామన్నారు. విధ్యార్థి ఉద్యమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు చాల మంది ప్రాణాలు ఆర్పించారని అన్నారు. అమరవీరుల స్పూర్తితో ఎస్ఎఫ్ఐ మరింత ముందుకు సాగుతుందని అన్నారు. అధ్యయనం పోరాటం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ దేశంలో విధ్యార్థులు సమస్యలు పై పోరాడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధూ,హర్షిత్, శివ,వేణు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాల ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాం తి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ " పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. " ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. " ఈ ముగ్గుల వలన పరిస రాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తిన డానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ మ ుగ్గులు వేసే ప్రక్రి యలో మహిళలు అనేక శరీర భంగిమలలో పని చేయ వలసి ఉటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహి ళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యం త ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో తాటి చర్ల వరలక్ష్మి, అనూషా జడ్జీలుగావ్యవహరించారు. ఈ పోటీల లో 30మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక మహిళా నాయకురాలు శ్రీమతి అనసూయా దేవి, శ్రీమతి కృష్ణ కుమారి, డి.వరలక్ష్మి సి శారద ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి సాంబశివరావు, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన మొబైల్ అసోసియేషన్



**వివేకానంద దేవరకొండ మొబైల్ అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తా**
**ఉమ్మడిగా కలిసుందాం అసోసియేషన్ అభివృద్ధికి సహకరించండి**
**వ్యాపారంలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి**
**కార్యవర్గం సమావేశం విజయవంతం**
**సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిద్దాం**
**వివేకానంద మొబైల్ అసోసియేషన్ అధ్యక్షుడు నీల సుమన్**



దేవరకొండ నీలగిరి వార్త
మొబైల్ వ్యాపార రంగాలలో మెరుగైన సేవలను వినియో గదారులకు అందించి వారి మన్ననలు పొందేందుకు తోటి వ్యాపారులు కృషి చేయాలని వివేకానంద దేవరకొండ మొబైల్ అసోసియేషన్ అధ్యక్షులు నీల సుమన్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మొబైల్ అసోసియేషన్ సభ్యులతో స్థానిక టీడీపీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంతో నమ్మకంతో అధ్యక్షులుగా నియామకం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో అసోసియేషన్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి సమస్యల పరిష్కారం కోసం తాను కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో హాజరైన పలువురు మాట్లాడుతూ సుమన్ మంచి నాయకత్వ లక్షణాలున్న నాయకుడని అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా నీలరవికుమార్ మాట్లాడుతూ అసోసియేషన్ కు అన్ని రకాలుగా తాను సహకారాలు అందిస్తానని తెలి పారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నీల సుమన్ ను పలువురు మొబైల్ అసోసియేషన్ షాప్ ఓనర్స్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో సెక్రెటరీ గుర్రం రామకృష్ణ ,గౌరవ సలహా దారులు జల్లా భాస్కర్, కోశాధికారి గొసుల వెంకట్, గౌరవ అధ్యక్షులు ముసిని సత్యం ,సముద్రాల శ్రీనివాసులు, విడియాల రవి, గౌరవ సలహాదారులు ముసిని అంజిబాబు, కానిస్టేబుల్ తిరుపతి, నీల రవికుమార్, ముసిని అంజన్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ సూర్యాపేట డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా రాచకొండ విజయలక్ష్మి ప్రమాణ స్వీకారం

**నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు బియ్యం, దుప్పట్లు, చీరెల పంపిణీ**





నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట 104%ూా% వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గా రాచకొండ విజయలక్ష్మి బుధవారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం నందు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సూర్యాపేటలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు గుర్తు చేస్తూ, గవర్నర్ గా పదవి విరమణ చేస్తున్న రాచర్ల కమలాకర్ అందించిన సేవలను కొని యాడారు. గత సంవత్సరం వాసవి క్లబ్ 104 %ూా% తెలంగాణ రాష్ట్రములో అత్యుత్తమ సేవలని అం దించి, ఉత్తమ సేవా పురస్కారాలు సాధించిందని పలువురు వక్తలు అన్నారు. ఇదే స్పూర్తితో ఈ సంవత్సరం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన మన ఊరికి మన గవర్నర్ కార్యక్రమంలో పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నూతన గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమళ్ల కృష్ణ, క్యాబినెట్ ట్రెజరర్ వెంపటి శభరినాథ్ లు ఐఇసి ఆఫీసర్ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా లక్ష్మయ్య, పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, ఇంకా పలువురు ఆర్ సిలు, జెడ్ సిలు, పిఎస్ టి లు పాల్గొన్నారు.

## పలు కాలనీ వాసులు రవి కుమార్ యాదవ్ ని కలిసి నూతన సంవత్సర శంభాకాంక్షలు తెలిపిన పలు కాలనీ వాసులు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త
నూతన సంవత్సర సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కట్టెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ని పలు కాలనీల నుండి వచ్చి శాలువతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవత్వం పరిమళించిన వేళ

**పేద వృద్ధ మహిళకి అంత్యక్రియలు నిర్వహించిన వైస్ చైర్మన్ కోత సంపత్ రెడ్డి**
**శానిటరి ఇన్స్పెక్టర్ కి వారి బృందానికి అభినందనలు.**



నీలగిరి వార్త,హుజూర్ నగర్
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్ 24వ,వార్డుకు చెందిన కొచ్చర్ల బాలమ్మ 80 సంవత్సరాల వయస్సు గల మహిళ బుధవారం ఉదయం చనిపోవడంతో ఆమెకు సంబంధించిన వారు ఎవరు లేకపోవడంతో స్థానికులు 24వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల విజయ్,వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎలక సోమయ్య ద్వారా మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి మున్సిపాలిటీ అధికారుల సహకారంతో బాలమ్మ అంత్యక్రియలు దగ్గర ఉండి నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సులువ చంద్రశేఖర్, రెడపంగు రాము,దగ్గుబాటి బాబురావు,జె ఎస్ డి సైదులు,కస్తాల సైదులు,తోట ఉపేందర్,ఓర్స్ వెంకన్న,వెంకట్ రెడ్డి , పాస్టర్ జాషువా,చల్ల నాగేశ్వరరావు, మున్సిపాలిటీ అధికారులు,శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం జె ఎఫ్ లయన్ ధనంజయకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్ వస్కుల సత్యనారాయణ

**పూల మొక్క అందించి ఇచ్చి శుభాకాంక్షలు**

దేవరకొండ నీలగిరి వార్త



లయన్స్ క్లబ్ చార్టెడ్ మెంబర్ మాజీ అధ్యక్షులు పర్మినెంట్ మెంబర్ సముద్రాల మారయ్య మణెమ్మ ల సేవా ట్రస్ట్ చైర్మన్, ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, గరు డాద్రి వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ అధ్యక్షులు, అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ మెంబెర్ , షిరిడి సాయిబాబా దేవాలయం ట్రస్ట్ మెంబర్ ,శ్రీ వాసవి కళ్యాణ మండపం ఫౌండర్ మెంబర్, మాధవరం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు, లయన్ ఎం జె ఎఫ్ సముద్రాల ధనంజయ 75వ డైమండ్ జూబ్లీ హార్దిక పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ బుధవారం ఆయన నివాసంలో కలిసి పుట్టినరోజు సందర్భంగా పూల మొక్కను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ మాట్లాడుతూ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని లయన్స్ క్లబ్బు లాంటి సంస్థలకు సేవలు అందించాలని తెలిపారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి

**శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతాం!**
**రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల నివారణపై దృష్టి సారిస్తాం !**
**ప్రజల ధన మాన రక్షణకు పోలీసులు రక్షణగా ఉంటారు**
**శాంతి భద్రతలే ముఖ్యం**
**డివిజన్ ప్రజలు సహకారం అందించాలి**



దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ డివిజన్లోని 10 పోలీస్ స్టేషన్లు, మూడు సర్కిల్ పోలీస్ స్టేషన్లతో పాటు (దేవరకొండ టౌన్) శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్( దేవరకొండ డివిజన్) పి. మౌనిక అన్నారు. బుధవారం దేవరకొండ కు నూతనంగా విచ్చేసిన పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ డివిజన్ లోని దేవరకొండ ,దిండి , నేరడుగోమ్ము ,చందంపేట, కొండమల్లేపల్లి ,పీఏ పల్లి, చింతపల్లి, గుర్రంపోడు, నాంపల్లి ,మర్రిగూడ, పోలీస్ స్టేషన్లో తో పాటు సర్కిల్ పోలీస్ స్టేషన్లైన డిండి రూరల్ ,మల్లెపల్లి ,మర్రిగూడ లలో శాంతి భద్రతలతో పాటు దొంగతనాల నివారణ,రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక చర్యలతో పాటు దృష్టి సారిస్తానని ఆమె తెలిపారు. చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం పై స్టేషను సందర్శించి వివరాలను తెలుసుకున్నట్లు ఆమె తెలిపారు. దేవరకొండ పట్టణంలో ఇటీవల జరిగిన దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయా మండలాలలో మతకలహాలు దుమ్మిలు దొంగతనాలు జాతీయ రహదారులపై ప్రమాదాలను నివారణ చర్యలు చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తానని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐలతో ఎప్పటికప్పుడు వివరాలను తెలుసుకుంటూ ప్రజల సహకారంతో శాంతి భద్రతలను కాపాడడం కోసం కృషి చేస్తానని తెలిపారు. 2002 లో ఐపీఎస్ సాధించిన మౌనిక మొట్టమొదటిసారిగా పోస్టింగ్ దేవరకొండ కు వచ్చినట్లు తెలిపారు. పోలీస్ వ్యవస్థపై మక్కువతో తాను ఐపీఎస్ సాధించానని ఆమె తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా స్వచ్ఛంద సంస్థలు యువకులు కళాశాల స్థాయి విద్యార్థులతో అవగాహన సదస్సులు నిర్వహిస్తానని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

## సిఐటియు భవననిర్మాణ కార్మికసంఘం మండల అధ్యక్షులు ఎస్.కె దస్తగిరి.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 01



మునగాల: మండలకేంద్రంలో స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆసంఘం సమా వేశం నిర్వహించారు,ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ, అనేక నిర్మాణాలు గావిస్తున్న నిర్మాణరంగ కార్మికులకు సొంత గూడు లేక అనేక ఇబ్బం దులు పడుతున్న పరిస్థితి మం డలంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భవన నిర్మాణ కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు. అలాగే 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6000 పెన్షన్ సదుపాయం కల్పించాలని గత ప్రభుత్వం ఇచ్చిన మోటార్ సైకిల్ హామీని ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, వెల్ఫేర్ బోర్డులో ఉన్న పెండింగ్ క్లెయిమ్ లను తక్షణమే పరిష్కరించాలని, దళార్లు విచ్చలవిడిగా ఇప్పిస్తున్న వెల్ఫేర్ బోర్డు బోగస్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికసంఘం మండలకార్యదర్శి నాగేంద్రబాబు, టౌన్ అధ్యక్షుడు అల్లి నాగరాజు, సహాయకార్యదర్శి కోల ఆంజనేయులు, సురభి రమేష్, ఎస్ కే జానీ పాషా, కనకయ్య, నరేష్, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరంలో ప్రజలు క్షేమంగా ఉండాలి

## బిషప్ డాక్టర్ జె సుదర్శనం




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 01

మునగాల, జనవరి 1: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మండల కేంద్రంలో అతిపెద్ద క్రైస్తవ సంస్థగా పేరుపొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. 50 సంవత్సరాల దేవుని పరిచర్య చేసినందుకుగాను పాస్టర్లు, క్రైస్తవ నాయకులు కలిసి ఆయనకు గోల్డెన్ జూబ్లీ ఘన సన్మానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పెనుయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకలకు హాజరైన క్రైస్తవులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులు అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. క్రైస్తవుల కొరకు ఆధ్యాత్మిక గీతాలు పెనుయేలు గీతాంజలి అనే పాటల పుస్తకం, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకకు హాజరైన దాదాపు 2500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షుడు జె.జె.సామ్యూల్ సన్, సంస్థ నాయకులైన జి. ప్రభాకర్, ఎం.రాజేష్, జె. సామ్యూల్, ఇ. ఉదయ్, ఎం. లూకా, కె. సుధాకర్, నతానియెల్, కరుణాకర్, గెర్షోన్ రాజ్, సన్నీ, మనోహర్, వినోద్, భాగ్యమ్మ, మాణిక్యమ్మ, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, ఎంపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్

## మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాలు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి నివాసంలో బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి, ఎంపీ సురేష్ శెట్కార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటు.కామారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలియ జేశారు. కార్యక్రమంలోపట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీకృష్ణ, పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



## దేవరకొండ గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు కంటి పరీక్షలు
## కీర్తిశేషులు సముద్రాల మారయ్య మన్నెమ్మల జ్ఞాపకార్థం
## ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తా
## ఎం జె ఎఫ్ లయన్ సముద్రాల ధనంజయ

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన ఎం జె ఎఫ్ లయన్ సముద్రాల ధనంజయ (75 వ, డైమండ్ జూబ్లీ ) జన్మది నాన్ని పురస్కరించుకొని ఆయన తల్లిదండ్రులైన కీర్తిశేషులు సముద్రాల మారయ్య, మణెమ్మల జ్ఞాపకార్థం దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఉచిత వైద్య కంటి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సం దర్భం గా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, సెక్రటరీ సముద్రాల ప్రభాకర్ మా ట్లాడుతూ సేవా నిరతి కలిగిన ధనంజయ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. పేద విద్యార్థులకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి సంవత్సరం ఉచితంగా అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆయన మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో లయన్ వనం శ్రీనివాసులు, దేవరకొండ కిరాణా మర్చంట్ జనరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నీల బుచ్చయ్య, హరి ,మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వా లక్ష్యం

## రాజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనంగావించగా ఈఓ వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ పార్వతీ-పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలతో రైతులు విరాజిల్లాలని రాజన్నను దర్శించుకుని వేడుకోవడం జరిగిందని అన్నారు.కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన వసతులు కలిగేలా చూడాలని స్వామివారితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె

## ఏఐటీయూసీ అనుబంధ సంఘం.... సివిల్ సప్లై హమాలీలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కామారెడ్డి ఆర్ డి ఓ ఆఫీస్ ముందు సివిల్ సప్లై హమాలీలు ఏఐటీయూసీ అనుబంధ సంఘం సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె మొదటిరోజు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు వీ.ఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది హాజరై ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము పెంచిన అమలు రేట్లు సంవత్సరం పాటు కాలయాపన నిర్వహించారని ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి ఎగుమతి దిగుమతి రేట్లు 29 రూపాయలు క్వింటాల్కు అదే విధంగా పెంచిన హమాలీల రేట్లను వెంటనే అమలు చేయాలని జీవోలు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో 7 గోదాములు కిరాయి లో కొనసాగుతున్నాయని అనేక సమస్యలతో కార్మికులు జిల్లా వ్యాప్తంగా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము సొంత గోదాములు నిర్మించాలని ఆయన అన్నారు. అట్లాగే ఈఎస్ఐ సౌకర్యం 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని ప్రమాదం చెందిన కార్మికునికి పది లక్షల ఎక్స్రేషియా ఇవ్వాలని అలాగే పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు రాష్ట్ర ప్రభుత్వము పెంచకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు. అట్లాగే నిరుపేదలకు బియ్యము అందించే కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వము పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా వీరి డిమాండ్లను తీర్చాలని ఆయన అన్నారు. ఈ నిరవధిక సమ్మెలో కామారెడ్డి ఎమ్మెల్యేస్ పాయింట్ కార్మికులు కే. బీరయ్య, వై.గంగరాజు, కె. బాజీ భీమయ్య, ఎల్లేశం, శ్రీనివాస్, సంపత్, ప్రసాద్, ప్రవీణ్ మహేష్ బాలమల్లు కిష్టయ్య సంపత్ సాయిలు శ్రీకాంత్ పద్మ పాల్గొన్నారు. ఒకటో రోజు సమ్మెకు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వీ.ఎల్. నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్, కామారెడ్డి మున్సిపల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, సుదర్శన్ రాజు, డి ఈ ఓ శ్రీకాంత్ ఈ సమ్మెకు సంఘీభావం తెలపడం జరిగింది.

# ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేములవాడ సెంట్రింగ్ సంగంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలప సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మారగొని ప్రవీణ్ కుమార్ గారు హాజరై మాట్లాడుతూ కార్మికులకు ఇతర రాష్ట్రాలలో ఇస్తున్న మాదిరిగా 55 సంవత్సరాలు పైబడిన వారికి 5 వేల పెన్షన్ ఇవ్వాలని నూతన లేబర్ కార్డులు పాత లేబర్ కార్డుల పునరుద్ధరణ డెలివరీ మ్యారేజ్ సహజ మరణం ఆక్సిడెంట్ లకు సంబంధించి పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని అన్నారు.మైగ్రేట్ కార్మికుల క్రమబద్ధీకరణ వారి నుండి స్థానిక కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు భవన నిర్మాణంలో వసూలు చేస్తున్న సెస్ డబ్బులను ఇతర అవసరాలకు వినియోగించవద్దని కార్మికులకే ఆ డబ్బులు వినియోగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు అధ్యక్షులు గాజుల పోశెట్టి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ.వేణు ఎల్ల. దేవరాజ్ పరెపెల్లి అంజి కుమ్మరి చిన కొమురయ్య ఎల్ల స్వామి కుమ్మరి లక్మన్ కోరేపు దుర్గయ్య సింగారపు స్వామీ పరెపెల్లి రాజు లాల తిరుపతి తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందించిన ఆది

## కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కై ఆరు లక్షల ఎల్ వో సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం బాగవంతరావు నగర్ చెందిన పండుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు 0సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయ వలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందిం చవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహా యం గా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మం జూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెళ్లి బాధితు లకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రాంగి లో ఇటీవల మరణించిన మండల కేంద్రానికి చెందిన వెంకటేశం మర్రిపల్లి రామచంద్రం ఉప్పులూటీ గంగ మల్లయ్య కంటే రాములు సింగారపు లక్ష్మణ్ మోతే లక్ష్మి కాల్వ రాజం సిరిపురం మల్లవ్వ తక్కలపల్లి భాగ్య కుటుంబ సభ్యులను బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు సిరిపురం మహేష్ రవి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులు ఇందిరాగాంధీ విగ్రహానికి వినతిపత్రం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సమగ్ర శిక్షా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఉద్యోగులు మున్సిపల్ నుంచి పాత బస్టాండ్ వద్ద గల ఇందిరాచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇందిరాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బడిలో చదువు చెప్పాల్సిన తమను 23 రోజులుగా ప్రభుత్వం రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కామారెడ్డి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి డీఎస్పీగా జిల్లా అదనపు ఎస్పీగా వచ్చిన చైతన్య రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లోని సీఐలు, ఎస్సైలతో ఆమె సమావేశమయ్యారు. పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ అధికారుల పనితీరు, కొత్త ఏడాదిలో చేయాల్సిన పనుల గురించి చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన డీఎస్పీ నాగేశ్వర్ రావు జిల్లా పోలీసు కార్యాలయంలో రిపోర్ట్ చేశారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

**పలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు.**

**ట్రాఫిక్ ఎస్ఐ మహేష్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన కూడళ్ళలో పలువురుకి బ్రీత్ అనలైజర్ టెస్టులు నిర్వహించారు. పట్టణంలోని ద్విచక్ర వాహనదారులను ఆపి తాగి వాహనాలు నడుపరాదని అవగాహన చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక రామారెడ్డి చౌరస్తాలో తనిఖిలలో భాగంగా తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఎస్.ఐ.మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు. మనపై మన కుటుంబ సభ్యులు ఆధారపడి ఉంటారని ఆలోచించి మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ఈ సందర్భంగా పలువురికి అవగాహన చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ మహేష్ తో పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



జిల్లాలో డిసెంబర్ 31 సందర్భంగా పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 110 కేసులు నమోదు కాగా 66 వాహనాలు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. కామారెడ్డి డివిజన్ లో 60, ఎల్లారెడ్డి డివిజన్ లో 28, బాన్సువాడ డివిజన్ లో 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే 66 వాహనాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇకపై నుంచి కూడా ఎవరు మద్యం తాగి వాహనాలు నడపరాదన్నారు. రహదారి భద్రతా నియమ నిబంధనలను పాటించి ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు,మరణాలు తగ్గే విధంగా పోలీసు శాఖ వారు తీసుకునే చర్యలకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ కి మరియు బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్ కి బుధవారం రోజున హైదరాబాద్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలబోకే, స్వీట్స్ ఇచ్చి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హఫీజ్ బెగ్, కౌన్సిలర్లు గెరిగంటి లక్ష్మీనారాయణ, మాసుల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు నూతన సంవత్సర కేలండర్ ఆవిష్కరణ

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 1



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు వీ.ప్రకాష్,ఆకుల రజిత్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి నూతన సంవత్సర -2025 కేలండర్ ను ఆవిష్కరించారు.రవన్న యువసేన ప్రముఖులు నానబాల హరీష్,వెంపటి ఉపేందర్ తదితర అభిమాన గణం ప్రచురించిన ఈ కేలండర్ ను ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో మంగళవారం అర్ధరాత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరీష్, ఉపేందర్,నరాల సాయికుమార్, బిందు సారథి,గోపీ, వినోద్,రాజేష్ తదితరులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర తన అభిమానులకు మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభం

భద్రాచలం నీలగిరి వార్త :

ఈనెల 1 నుండి ఈ నెల 31 వరకు జరగనుంది అందులో భాగంగా బుధవారం భద్రాచలం డిపోలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభ కార్యక్రమం డిపో మేనేజర్ తిరుపతి అధ్యక్షతన జరిగింది, ముఖ్యఅతిథిగా వెంకట పుల్లయ్య ఎం వి ఐ భద్రాచలం మరియు మధు ట్రాఫిక్ ఎస్ఐ లు విచ్చేసి ప్రమాదాలను నివారించడానికి వారి యొక్క అమూల్యమైన సందేశాలు మరియు తీసుకోవలసిన కొన్ని రహదారి భద్రతా చర్యలు తెలిపారు. అవి పరిమితిలోపు వేగంతో వాహనాలు నడపాలని, మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని, తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లేన్‌లను మార్చేటప్పుడు లేదా మలుపులు చేసేటప్పుడు టర్న్ సిగ్నల్‌లను ఉపయోగిం చాలని బ్రేక్‌లు, టైర్లు, లైట్లు మరియు ఇతర ముఖ్యమైన భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, డ్రైవ్ చేసే ముందు ట్రాఫిక్ చట్టాలు, సంకేతాలు మరియు సిగ్నల్‌లను తెలుసుకోవాలని, వెనుక సీటులో కూడా ఎల్లప్పుడూ సీట్‌బెల్ట్ ధరించాలని, ముఖ్యంగా పిల్లలు, పాదచారులు మరియు సీనియర్



సిటిజన్‌ల పట్ల జాగ్రత్తగా వహించాలని,వాగులు, వంతెనలు, కల్వర్టులు మొదలైన వాటిని దాటేటప్పుడు చాల జాగ్రత్తగా వుండాలని, ఓవర్ టేక్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితులలోనూ వాహనము నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లడడము గాని ఇతరులతో సంభాషించడము గాని, ఒక చేతితో స్టీరింగ్ పట్టుకోవడము గాని చేయవద్దని, రోడ్డుపై వెళ్తున్న



పాదచారులను ఇతర జంతువులను గమనిస్తూ వాహానాన్ని నడుపాలని, వాహానాన్ని సడన్ బ్రేక్ వేసి ఆపే ప్రయత్నము చేయకుండా వేగ నియంత్రణ చేస్తు నెమ్మదిగా అగేలా చూసుకోవాలని, బయలుదేరే ముందు వైపర్ హెడ్ లైట్ల ఇండికేటర్ లైట్లు హాండ్ బ్రేక్ చెక్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో డ్రైవర్లు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా 2025 నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 1

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బాణోత్ చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్...

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మొదటిగా నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేశారు. ఖమ్మం జిల్లా ప్రజలకు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ: 2025 నూతన సంవత్సరంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గారి నాయకత్వంలో ప్రజా పాలనపై నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలుస్తామని తెలిపారు. కెసిఆర్ గారి నాయకత్వంలో నూతన సంవత్సరంలో జరగనున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అఖండ విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, మాజీ ఖమ్మం మార్కెట్ చైర్మన్ గుండాల కృష్ణ, జిల్లా నాయకులు %ు% ఉద్యమకారులు ఉప్పుల వెంకట



రమణ, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జిల్లా నాయకులు కట్టా అజయ్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పెంట్యాల పుల్లయ్య, కనుమూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, వాచపల్లి లక్ష్మారెడ్డి, బాణాల వెంకటేశ్వర్లు, రెడ్డెం వీర మోహన్ రెడ్డి, పాలెపు రామారావు, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, ఆసిఫ్ పాషా, నెమలికొండ వంశీ, రాజేష్, గొట్టముక్కల శ్రీను, పార్టీ నాయకులు ముత్యాల అప్పారావు, సద్దాం షేక్, మద్దెల విజయ్, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ, షారుక్ తదితర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి

**టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 1 :

కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం -2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్



చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, వుల్లోజి రమేష్, పులి శ్రీను, గోవింద్, ఆశయం రోసిరెడ్డి, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, మందుల వెంకటేశ్వర్లు, ఉపేందర్, సికే న్యూస్ ఉపేందర్, యాదగిరి, పి వెంకటేశ్వర్లు, స్టార్ శ్రీను, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో పాఠశాల సందర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని ముందుకు సాగుతున్నారు.ఇందులో భాగంగా ఆయన గ్రామ పెద్దలతో కలిసి బుధవారం పాఠశాలను సందర్శించి పరిశీలించారు, చర్చించారు.తాను చదువుకున్న ప్రభుత్వ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల్లో గతంలో మౌలిక సదుపాయాల కల్పనకు అన్నదమ్ములతో కలిసి తోడ్పాటు అందించారు. భవిష్యత్ తరాల వారికి మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ పాఠశాలల రూపురేఖల్ని మార్చాలని, ఇప్పుడున్న చోటనే కొత్త భవనాలను నిర్మించాలని ఎంపీ రవిచంద్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు ఇందుకు గాను ఎంపీ రవిచంద్ర ఎంపీ నిధులతో పాటు పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి



సంఘం సభ్యుడిగా గెయిల్,భారత్ పెట్రోలియం, హిందూస్థాన్ పెట్రోలియం, ఇండియన్ ఆయిల్ తదితర సంస్థల సహకారం తీసుకుని ఈ పాఠశాలలను ఆధునికంగా నిర్మించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు.ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆశ్రమ పాఠశాలలలో కంప్యూటర్లను కొనుగోలుకై స్వల్పకాలిక టెండర్లు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఐ టీ డి ఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలకు కావాల్సిన కంప్యూటర్ కొనుగోలుకై అర్హత గల టెండర్దారులు షార్ట్ టెండర్ ఫారాలను డిడి (టి డబ్ల్యూ) కార్యాలయం, ఐటీడీఏ భద్రాచలం నుండి తగిన రుసుము డిడి రూపంలో చెల్లించి పొందాలని ఐటీడీఏ పి ఓ రాహుల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండరుదారులు ఫారంలను ఈ నెల 6న సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని, ఈనెల 7న ఉదయం 11 గంటలకు ఐటీడీఏ కార్యాలయం భద్రాచలంలో టెండర్ దారుల సమక్షంలో టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలుపుతూ, పూర్తి వివరముల కొరకు ఉపసంచాలకులు (గి,, సం,, శాఖ) ఐటీడీఏ భద్రాచలం వారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9701315526 మరియు 9182861609కు ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు వెల్లువ



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 1

హైదరాబాద్ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర నలుమూలలకు చెందిన రాజకీయ ప్రముఖులు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో, క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో జనవరి 1

క్యాంప్ కార్యాలయంలో 2025 నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోనె రాంప్రసాద్

బుధవారం వరంగల్ తూర్పు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ జన్మదిన సందర్భంగా ఆయన నివాసంలో కలిసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్యుమెంట్ రైటర్ గోనె రాంప్రసాద్.



## 21వ డివిజన్లో నిడారంభంగా నూతన సంవత్సర వేడుకలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నగరంలోని 21వ డివిజన్లో బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఎండి ఫురా□న్ డివిజన్ కార్యాలయంలో కార్యకర్తల శానిటేషన్ సిబ్బంది డివిజన్ ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు అని అన్నారు.